# హాస్యహాసాలు

వాడిన ముఖాలు కొన్ని—వికసించినవి కొన్ని; దిగాలు పడేవి కొన్ని—దివ్యానందాన్ని పొందేవి కొన్ని; సానుభూతి చూపేవి కొన్ని—సానుభూతి పొందేవి కొన్ని. వివిధ మనఃప్రవృత్తుల విద్యార్థిబృందాలు. ఇంత సమూహంలో అతని కృతార్థత వెల్లడి కావడం అతనికెంతో ఘనతగానే తోచింది. అతనిలో గర్వచిహ్నాలు రేగుతున్నాయి. ప్రతివారూ తన్ను శ్లాఘిస్తారు. తను చిరునవ్వు నవ్వుతాడు.

పొగతో "ప్లాటుఫారం" వదలిపోయే రైలు పారేసిన వార్తాపత్రికా వాహినిలో ప్రకటితమైన పరీక్షాఫలితాల ఫలితమే విభిన్న విచిత్ర మనఃప్రవృత్తుల సృష్టి కారణం. విద్యార్థుల గుంపుల్నుంచి తప్పించుకొనిపోయేందుకు ప్రయాణీకుల కొంత కష్టంగానే ఉంది.

అంతటి జనసమ్మర్దం ఆతడు ఎంతటిమానసిక సందిగ్ధ పోరాటంతో వచ్చాడో అంతటి మహోన్నతమహనీయానందాన్ని పొందుతున్నాడు. ఆతని బ్రతుకుబాట పూలబాటైంది ఆతని స్వప్నాలు మధురస్వప్నాలయ్యాయి ఆతని సౌధాలు ఆశాసౌధాలయ్యాయి. ఆతడు మునిగి తేలిన ప్రవంతులు మహదానంద ప్రవంతు లయ్యాయి. ఆతడు చిత్రించుకున్న చిత్రాలు స్వర్గమయచిత్రాలయ్యాయి. ఆతడూగిన మారుతాలు మలయమారుతా లయ్యాయి. ఆతని ఊహాలు సుఖాంతా లయ్యాయి. ఆతని మనోస్వేచ్ఛలు విశృంఖలవిహారం చేస్తున్నాయి. రకరకాలైన కోరికలు ఒక్కసారి ఉవ్వెత్తుగా లేచిపోతున్నాయి. నిరాశా కిరణాలొక్కసారి అదృశ్యమయ్యాయి. సంశయాస్పద ఆశారేఖలు పరిపూర్ణ భానోదయ సందర్శనభాగ్యాన్ని కల్పించాయి. అభ్యుదయం పురోగమించింది. ఆ అభ్యుదయం ఆటంకరహితం. తన లేమిని కప్పిపుచ్చుకునేందుకు చక్కని ఆశ్రయం ఆస్కారమైంది.

ఈసరికి యింట్లో అందరికీ తెలిసిపోయి ఉంటుంది. నాన్న చాటుచాటుగా నలుగురితో తన గొప్పతనాన్ని చాటుతూ ఉంటాడు. అమ్మ రకరకాలైన పిండివంటలు చేస్తుంది. పరీక్ష పాసయితే అన్న యిస్తానన్న పెన్ను, బావయిస్తానన్న గడియారం కోసం పేచీ తప్పకుండా పెట్టాలని నిశ్చయించుకున్నాడు. కొత్త బట్టలు వేసుకున్నాక వదినె తల దువ్వుతుంటే ఏమిస్తుందో అడగాలి. అమ్మమ్మ కెప్పుడో తెల్సు తనొక్కడే వాళ్ళ వంశాన్నుద్ధరించడానికి—దాని పరువు ప్రతిష్ఠలు ముందుకు తేవడానికి పుట్టాడని.

ముఖ్యంగా సీత తనకిచ్చే స్వాగతం మీదకి సాగింది ఆతని ఆలోచనా పరంపరంతా. ఇద్దరూ ఒంటిగా మామిడిగున్నల కింద కూర్చున్నప్పుడు తన అందచందాల గురించి చెప్పిన బడాయి కబుర్లు తన చదువు ముందు తెలివిముందు తీసికట్టు అనుకు

## "శేషు"

న్నాడు. తను చదివిన చదువుతో పెద్ద ఉద్యోగం సాధించి మేడల్లోను, కారుల్లోను, దర్జాతో, అధికారంతో తను నౌకర్లతో తులదూగుతుంటే—ఆ రోజుల్లో, తను అవివాహితుడై కాలాన్ని, లోకాన్ని గుప్పిట్లో చిక్కించుకొని ఉంటే, మామయ్య సీతను తన కాళ్ళమీద పడెయ్యాలి. తను తృణీకరించాలి. సీతను చేసుకోక తప్పదని బ్రతిమాలాలి. తను కాదనాలి. వాళ్ళు పట్టుబట్టాలి. తప్పక తప్పని షరై తాను పెళ్ళికి ఒప్పుకున్నట్టు నటించాలి.

తనుకొన్న వార్తాపత్రిక పదేపదే చూచుకుంటూ తన నెంబరున్నందుకు మురిసిపోతూ "స్టేషను" వదలి యిల్లు చేరాడు. అనుకున్నట్టుగా ఇల్లంతా మారుమ్రోగిపోతోంది. ఇంటిల్లిపాదీ తన పొగడ్తల్తోనే కాలాన్ని దొర్లిస్తూ తనకోసం ఎదురుచూస్తున్నారు. అన్నయ్యకంటే బావే ముందు ఇంట్లో చాటేశాడు. మంచైనా చెడైనా బావ నోట్లో దాగదు.

అమ్మ వంటఅంతా వదలివచ్చి పలకరించింది. ఏవేవో చేసింది. చేతిలో కర్ర ఊతతో దూరంనుంచే సంతృప్తితో తలూపి వెళ్ళాడు నాన్న. అమ్మమ్మ ఒళ్ళోకి తీసుకుని బుగ్గలు నిమురుతూ "పెద్ద ఉద్యోగం చేస్తుంటే చూచే యోగ్యత లేదేమోరా బాబూ!" అంది. అన్నా, బావా ఎత్తేశారు. హోటలుకు తీసుకుపోయి రకాలు రకాలుగా పెట్టించేశారు. ఇంతకంటె అవకాశం దొరకనట్టు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకున్నారు.

రాత్రి భోజనాలయ్యాక అత్తయ్యా, మామయ్యా వచ్చారు. అందరూ మండువాలో కూర్చున్నారు. నాన్న మాత్రం మంచంమీద నడుం వాల్చాడు. కాని కబుర్లు నడుచుకుపోతున్నాయి. సంబంధం సంగతి తెస్తారని అత్తయ్యని మామయ్యని చూడగానే అక్కడ అందరికీ ఒకేవిషయం దృక్పథంలోకి చొచ్చుకుపోయింది. అనుకున్నట్టు అదే జరిగింది కూడా. మామయ్య సంభాషణ ఉపక్రమించడం. నాన్న ఇప్పుడేం తొందర" అనడంతో "నాలో కొంత నిస్పృహా లేచింది. "ముందు చదువు


రోజంతా ఉండే పరిశుభ్రతకు, పరిమళానికి




మద్రాసు ప్రభుత్వము తయారు చేసినది.
కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కోళికోడ్
SISTA'S - KS 18 TEL

సంగతి చూడు - సీత సంగతి కొత్తేముంది” అనడం—బదులుగా “ఇంకెంత కాలం ఉపేక్ష చెయ్యను” అని జవాబుతో కొంత ఊరట కలిగింది. మాట్లాడుతూ మాట్లాడుతూ నాన్న నిద్ర పోవడంతో సమావేశం సమాప్తి అయింది.

*　　*　　*

సామాన్య సంతోషాల్తో సక్రమంగా రోజులు సాగుకుపోతున్నాయి. అతని భవిష్యత్తు ఇదమిత్థమని నిర్ణయించక పూర్వమే సుడిగాలి చుట్టబెట్టేస్తోంది అతని మనోస్వేచ్ఛల్ని. శరీరంలోని రక్తమంతా ఒక్కసారిగా పొంగి తుపాను చెలరేగే సముద్రమైంది. కళ్లు చీకట్లు కమ్మాయి. ముచ్చెమటలు పోశాయి. గుండె వేగంగా కొట్టుకుపోతోంది. పెదవులు ఒణికి పోతున్నాయి. నాలుక తడి ఆరిపోతోంది. అవయవాలు చేష్టలు తప్పుతున్నాయి. ఎన్నెన్నో మారణమార్గాన్వేషణలు జరుగుతున్నాయి. ఎంత ఆలోచించినా త్వరలో చనిపోయే మార్గాలు ఆ చిన్ని హృదయానికి అందడం లేదు.

ఎంత ఉత్సాహం పొందాడో—అంత నిరుత్సాహం పొందాడు. ఎన్నెన్ని ఊహాసౌధాలు నిర్మించుకున్నాడో అన్ని శిధిలాలయాల సందర్శనం చేశాడు. రకరకాలైన కోరికలు, ఉవ్వెత్తుగా లేచే ఉత్సాహాలు ఒక్కసారి నశించాయి. ఆశించిన యీ ఒక్క ఫలితం పరోక్షమయింది. పలుకరించే ప్రతివారు పరిహసిస్తారు. పాతను వదిలే పాత్రత పోయింది. కొత్త నాశ్రయించే అధికారం లేకపోయింది. లేమి లేకుండా కప్పిపుచ్చుకునే యీ ఫలితం దక్కింది కాదు.

“వాజమ్మ వాడెప్పుడూ అంతే” అంటోంది అమ్మమ్మ. అన్న, అక్క చివాట్లు పెట్టి వదిలినా నాన్న చేత తన్నులు తప్పవు. ఆ చేతులో కఱ్ఱ చూస్తేనే కళ్ళమ్మట నీళ్ళు గిర్రున తిరుగుతాయి. ఏమైనా కాస్త ఓదారుస్తే వదినే, అమ్మ యిద్దరే ఆ కొంపలో అతని కక్కనుపిస్తుంట. ఆ రోజు అతని అదృష్టాన్ని దురదృష్టం కబళించింది.

అన్నిటికంటె అతని ప్రముఖ సమస్య—సీతతో తన స్నేహానికి అంతరాయం కలిగి తీరుతుందనే. ఈ దిగుల్తో మరీ దిగాలు పడిపోయాడు. తనకి తినడానికి తిండి లేకపోయినా తను చదువుకుంటున్నాడనీ ఉద్యోగం చేసి సీతని పోషించగలడనీ నమ్మకంమీదే మామయ్య సీత నివ్వడానికి ఒప్పుకున్నది. పోనీ—యీ పరీక్ష పోయిందేదో పోయింది మళ్ళీ కష్టపడి పూర్తిచేస్తానని చెప్తే ఒప్పుకునే రకం కాదు. “ఇంతవరకూ ఉంచింది కాక యింకెంతకాలం పెళ్లి చెయ్యకుండా ఉంచనూ” అంటూ గుడ్లురిమి చూస్తాడు. ఉన్నవాళ్ళకు లేనివాళ్ళను చూస్తే మరీ లోకువ. ఇంతవరకూ ఉంచేసరికే నానాబాధలూ పడింది అమ్మ. రెండు మూడు సంబంధాలు చూసి దేన్నో స్థిరం చేసుకుంటాడు. సీత తనకి దూరం అయిపోతుంది. తనకు ఏ స్తోమత చూసి ఆడపిల్లను ఇవ్వడానికి ఎవ్వరు ముందుకు వస్తారు. తన కింక పెళ్ళే కాదేమో ననే అనుమానం బలవత్తరమైపోతోంది. ఒక్క మామయ్యకు తప్పదు కనుక వప్పుకున్నాడు. దీనితో అది కూడ అడుగంటింది. తనకి తనే పనికిరానను కునేంత స్థితిలోకి వచ్చేశాడు.

ఎంత ఊరట చెందుదామన్నా శక్తికి మించిన పనైపోతోంది. ఎప్పుడూ పేజీ తిప్పి యెరగని యెదురింటి అబ్బాయి నంబరు వచ్చి తన నెంబరు బడికి రాకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఎంత మనోనిశ్చయం ఉంటేనేం? ఎంత ఆశ్చర్యం అయితేనేం? అతని నంబరు జాబితాలో లేదు. అంతే. ఎవరు పాసయితేనేం! ఎవరు తప్పితేనేం! అతను తప్పాడు అంతే.

ఏది తప్పినా తిండి తప్పదు గనుక అన్నం ముందు కూర్చున్నాడు. నిశ్శబ్దంగానే గడుస్తున్నాయి గడియలు. పక్కయింట్లోంచి సీత సానుభూతి సంగీతం వినిపిస్తోంది. అతని దిగులు మరింత అధికమైంది. మజ్జిగ అన్నంలో కలసిపోయాయి కళ్ళలోంచి జారిన కన్నీటిచుక్కలు.

అమ్మ ఇది చూసి కళ్ళు తుడుస్తూ “పోనీ నాయనా - నీ లోశేం లేందే నిన్నే మనగలం - మరో సంవత్సరం ప్రయత్నం చెయ్యి” అంటూ ఊరడిస్తోంది. మరో సంవత్సరం సీతకు తను సంబంధం లేని వాడయిపోతాడనే వ్యధ తల్లికి తెలియకుండానే దాచుకున్నాడు. యీ సంగతి తల్లికి గుర్తుకువచ్చినా ఊరుకోవడం కంటే ఏమీ చెయ్యలేకపోయింది. అది ఆమె కడుపులో కదుల్తూనే ఉంది. కావల్సిన సంబంధం యింతటితో తెగిపోతుందే అని ఆమె పడే సంక్షోభం ఎవరికి తెలుసు.

(46-వ పేజీ చూడండి)


## మార్పులేని బహుమతి ప్రతిఒక్కరికి గ్యారంటీ చేయబడినది.

కాంపిటీషను నెం. 2.

ముగింపు తేది : 19-7-52

బహుమతులు : 31-7-52

| | |
|---|---|
| అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. 1,000 |
| మొదటి రెండు వరుసలు కరెక్టుగానున్న ప్రతి ఆన్సరుకు | రు. 100 |
| మొదటి ఒకవరుస కరెక్టుగానున్న ప్రతిఆన్సరుకు | 20 |

34

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |

**గెలిచే విధానము:** ఇటువంటి (ప్రక్కనున్న) చదరములో 1 నుంచి 16 వరకు (4, 1, 13, 16, 15, 14, 2, 3, 10, 11, 7, 6, 5, 8, 12, 9) గల అంకెలను వాడి నిలువుగాగాని, అడ్డముగాగాని, ఐ మూలలుగాగాని ఎటుకూడినా మొత్తం 34 (ముప్పైనాల్గు) రావలెను. ఒక సంఖ్య ఒకసారిమాత్రమే వాడవలెను.

**నిబంధనలు:** ప్రవేశరుసుము ఒక చదరమునకు ఒక రూపాయి చొప్పున లెక్కకట్టి మణియార్డరుద్వారాగాని క్రాస్ చేయని ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను. మణియార్డరు రశీదు తప్పక చదరములతో పంపవలెను. మీ పూర్తి పేరు, పూర్తి అడ్రసు విడివిడి అక్షరములలో వ్రాయవలెను. మా ఆఫీసు ఆన్సరు ది 30-7-52 ఆంధ్ర వారపత్రికనందు ప్రకటించబడును. లేదా రెండణాలు అదనముగా పంపినచో ముందుగా పంపబడును. ఒకరు ఎన్ని బహుమతులైనా గెలవవచ్చును. ఈ పోటీకి సంబంధించిన అన్ని విషయములలోను మా నిర్ణయమే ఖాయమైనది, న్యాయబద్ధమైనది. రుసుములు, చదరములు ఈ దిగువ ఎడ్రసుకు పంపండి. ఎన్ని చదరములైనా తెల్లకాగితముపై వ్రాసి పంపవచ్చును.

కాంతికిరన్, సామర్లకోట. **(Kanthikiran, Samalkot.)**

కాంపిటిషన్ నెం 1 యొక్క కీ సొల్యూషను :—

(1) GEY. (2) NE· (3) GOWL· (4) COW· (5) LEA· (6) COSY (7) WHIP· (8) RONE (9) BAT· (10) SNUB.

సంగీతం ఆదినారాయణ; పాటలు; మాటలు కృష్ణశర్మ; ఆర్టు టి. వి. ఎస్. శర్మ.

* * *

నారాయణన్ & కో వారు తెలుగు అరవ ములలో ఒక కొత్తచిత్రం తీయ నిశ్చ యించారనీ, పి. పుల్లయ్యగారు దర్శకత్వం తీసుకోవచ్చుననీ తెలుస్తున్నది.

* * *

బెంగాల్‌లో సహకార విధానంమీద చిత్రాలు విమర్శించాలనే ధోరణి ఎక్కు వౌతున్నదట. సహకార విధానంఅంటే కొంత పెట్టుబడి పెట్టగలిగిన డైరెక్టర్లు, టెక్నీషియనులు, నటీనటులు ఒక కంపె నీగా ఏర్పడి చిత్రంతీసి, లాభాలలో సమానవాటాలు పంచుకుంటూ రన్నమాట. ఇంతవరకూ ఈ మాదిరిగా తీసిన చిత్రా లన్నీ ఆర్థిక విజయం పొందాయట. ప్రస్తుతం గిష్టావాలా, ఘూర్ణి, జలియత్ అనే మూడుచిత్రాలు తయారవుతున్నా యట. ఇవన్నీ వాస్తవిక దృక్పథంతో తీయబడుతున్న సాంఘిక చిత్రాలే.

* * *

న్యూథియేటర్సువారు ఇటీవల మరొక గొప్పచిత్రం/ విడుదలచేశారు. ప్రబోధ్ సన్యాల్ అనే రచయిత సుమారు ఇరవై ఏళ్ళ కిందట తన హిమాలయయాత్రను గురించి రాసిన గ్రంథాన్ని ఆధారంగా తీసుకుని బెంగాలీలో "మహా ప్రస్థానేర్ పథే" అనే చిత్రాన్ని, హిందీలో "యాత్రిక్" అనే చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి స్క్రిప్టు రాసినది అసలు రచయితే. దర్శకుడు కార్తీకచటర్జీ. ఈ చిత్రం బాక్సాఫీస్ విజయమే కాకుండా విమర్శకుల ప్రశంసలను కూడా అమితంగా చూరగొన్నది.

బెంగాలీతార కన్నన్‌దేవి "లర్ప చూర్ణ" అనే చిత్రం తీస్తున్నది...

* * *

ఈమధ్య బొంబాయి రంజిత్ స్టూడియో అగ్నిప్రమాదానికి లోనైనందున త్యారు లో ఉన్న మూడుచిత్రాల తాలూకు నెగ టివ్‌లు దహనమయ్యాయి. వాటిపేర్లు బహా దూర్, ఫుట్‌పాత్, పాపి. వీటినిచందూ లాల్‌షా తిరిగి మొదటినుండీ నిర్మి స్తున్నాడు.

* * *

ఈనెల 15 వ తేదీన దక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలి ఆధ్వర్యాన చిత్రనిర్మాతల డిస్ట్రిబ్యూటర్ల ప్రథమసమావేశం జరిగింది. ఫిలిములపై ప్రభుత్వం అన్నిరకాల అధి కారాలను ఉపసంహరించుకోవాలని, ఫిలిం విచారణ సంఘంవారి నివేదికను ప్రభుత్వం ఆమోదించి అమలుజరపాలని సమావేశం వారు తీర్మానాలు చేశారు. సినిమాశాఖ మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరటానికి సమావేశంవారు నిశ్చయించారు. తమ పరిశ్రమపైన ప్రభుత్వం విధిస్తున్న వివిధములైన పన్నులను తగ్గించాలని, సెన్సారింగ్ రుసుమును తగ్గించాలని కూడా వారు కొన్ని తీర్మానాలలో కోరారు.

ప్రభుత్వ ఫిలింశాఖ ప్రాంతీయ అధి కారి కె. శ్రీనివాసన్‌గారు ఈ సంవత్స రారంభంలో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శింపబడిన "పాతాళభైరవి" చిత్రనిర్మాత బి. నాగి రెడ్డిగారికి ప్రశంసాపత్రం బహూక రించారు. ★

# హాస్యాహాసాలు

(4-వ పేజీ తరువాయి)

వాళ్ళిద్దరూ కలిసి కూర్చుంటే, కలసి తిరు గుతుంటే చూస్తూ ఎంతో ముచ్చటపడుతూ యింత అన్యోన్యతకల దాంపత్యం కళ్ళతో చూడ్డాని కెంత నోచుకున్నానో అను కుంటూ సంతసిల్లేదామె. ఈ స్వాప్నిక క్షణాల్లో అబ్బాయి కంచం ముందునుంచి లేచివెళ్ళడమే తెలియ దామెకు.

శ్రమించిన శరీరం — వ్యధించిన హృదయం ఆహారస్పర్శ తగలడంతో పట్లు తప్పాయి. కూర్చుండగానే కునుకు పట్టిపో తోంది.

"అయిన బోలెడు డబ్బూ ఈ వాజమ్మ చదువుకోసం తగలెట్టాను. అప్రాచ్యుడు వచ్చాడా!" అంటూ పెద్దగా పెట్టిన కేకల్తో మగతపోయింది. "ఏమీ అనకండి. అసలే వాడు దిగాలుపడి ఉన్నాడు. మరీ బెదర కొడితే ఏమైనా అయిపోతాడు", అని అమ్మ పెట్టిన అదురుతో అణగిపోయాడు. ఇంట్లో అందర్నీ అదుపులోకి తెచ్చిన అమ్మ అధి కారాన్ని, చమత్కారాన్ని అభినందించాడు. సాయంకాలం అయిపోయిందే కాని సీత కంటికి కనుపించలేదు. ఎంత అన్యాయం జరిగిపోయింది. ఒక్క డబ్బా తిండేనా కావలసింది? తను పరీక్ష తప్ప డంతో డబ్బు సంపాదించలేని అసమర్థు ణ్ణీ — డబ్బు లేనివాడికి, సంపాదించుకో లేనివాడికి తిండి దొరకదనే నమ్మకం సీతను మరగుపరచింది. దీనికి పగ తీర్చుకో డానికి దారి వెదుకుతున్నాడు. ఏ దారీ దొరకక బాధపడుతున్న వాళ్ళల్లో ఈతడు కూడ ఒకడై పోతున్నాడు డబ్బున్నవాళ్ళ మీద డబ్బు లేనివాళ్ళు పగ సాధించగల గడం అసామాన్యం. ఇంతవరకూ దీన్ని సాధించి సంతోషంగా కాలం గడుపు తున్నవాళ్ళెవరైనా ఎక్కడైనా ఉన్నట్టు గూడ ఇతడు వినలేదు. అసాధ్యమైన అన్వే షణ మాత్రం చేస్తున్నాడు. ఇవన్నీ ఎండ మావులౌతా యేమో ననుకుంటున్నాడు. ఇవన్నీ పేదవానిపగ లనుకున్నాడు. ప్రయత్నిస్తున్నాడు. దాగి దొరకడంలేదు. ప్రయత్నానికి ఫలితం దూరమౌతోంది. మానవునికి పట్టుదల ఎక్కువౌతోంది. తనకు పగ తీర్చుకోవడం చేతకాదేమో నని అను మానిస్తున్నాడు. అదే నిజమైతే తను బంధు లోకంలో స్నేహితుల మధ్య బ్రతకడం శుష్కదండుగ అనుకున్నాడు.

మానవుడు ఏ క్షణంలో ఆనందించ గలడో ఏ క్షణంలో దుఃఖించగలడో ఊహించనైనా ఊహించలేడు. తను సీతపై కన్న మధురస్వప్నాలు, నిర్మించుకున్న ఊహాసౌధాలు, మునిగి తేలిన మధురస్రవం తులు, చిత్రించుకున్న ఆశాచిత్రాలు, ఊయల లూగిన మలయమారుతాలు, విహ రించిన వెన్నెలలు ఒక్కసారిగా భగ్న వీణలై, విషాద గీతికలై, శిథిలాలయాలై, విచ్ఛిత అమృతభాండాలై, గాఢతిమిర నిశీ థులైపోయాయి. సీత లేని తన తనువే వృధాగా తోచింది. సీత లేని జీవితమే వ్యర్థ మనుకున్నాడు. సీత లేని సంసా రాన్ని తను ఆవిష్కరించ ననుకున్నాడు. ఆతనికీ సంఘటన విషాదాంతమే అయింది పాపం. ★

సిద్ధముగానున్నది!

రాజూ - పేదా

మార్క్ ట్వేన్

అనువాదం:

నండూరి రామమోహనరావు

వెల రెండురూపాయలు

పోష్టుఖర్చులు ప్రత్యేకం.

ఆంధ్రగ్రంథమాల

మద్రాసు 1.